ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం, జూన్ 24, 2026

# అంబర్‌పేట్ చే నంబర్ కాడ ఎమ్మెల్యే కాలేరు తనిఖీలు..

### అధికారులకు గట్టిగనే సూచనలు.!



పక్కాగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచించారు.

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట , జూన్ 24:** అంబర్‌పేట్ ఫ్లైఓవర్ పనులు, గట్లనే ఏరియా లడాయిలను సర్దుమణిగేలా చేయడానికి స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఇయాల ఫీల్డ్‌లోకి దిగింఙ్రు. 6 నంబర్ చౌరస్తా ప్రాంతంలో పలు శాఖల అధికారులను ఎంబడే పెట్టుకొని ఆయన స్వయంగా డెవలప్‌మెంట్ పనులను పరిశీలించారు. ఫ్లైఓవర్ కింద, చుట్టుపక్కల జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి దగ్గరుండి చూశారు. పనులు ఎక్కడిదాకా వచ్చినయ్ అని అడిగి తెలుసుకున్నారు. పనులు లేట్ కాకుండా జల్దీ ముగించాలని, రోడ్ల మీద తిరిగే పబ్లిక్‌కు ఎలాంటి తిప్పలు కలగకుండా చూసుకోవాలని అధికారులకు గట్టిగ చెప్పింఙ్రు. ఎక్కడికక్కడ డ్రైనేజీలు, రోడ్ల కండిషన్ బాగుండాలని, శాఖల అధికారులు కలిసి పనులు చేసి పనులను పక్కాగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచించారు.



ఎట్టకేలకు... బాల్క సుమన్‌కు బెయిల్ మంజూరు 2



ఖమేనీ అంత్యక్రియలకు ప్రధాని మోదీకి ఆహ్వానం.. ఆహ్వానించిన ఇరాన్ ప్రెసిడెంట్ 2



ముగ్గురు రష్యన్ మహిళలతో అఫైర్స్.. విచారణలో బిల్‌గేట్స్ షాకింగ్ నిజాలు 2



వామ్మో..ఈ చేప ఖరీదు రెండు లచ్చలంట.. అసలు కిటుకు ఏందంటే.... 3

# రేపట్నుంచే ఇండ్ల ముంగిట 'సర్'..!

- అంబర్‌పేటల ఇల్లిల్లు తిరుగనున్న బీఎల్వోలు..
- నియోజకవర్గంల 2 లక్షల 65 వేల ఓటర్లు..
- ఇగ ఎన్ని ఉంటయో.. ఎన్ని పోతయో!
- జులై 24 దాకా ఇండ్లల్ల సర్వే..
- రాకపోతే ఒక్క కాల్ కొడితే చాలు..!
- అక్టోబర్ 1న తుది జాబితా లీకు..
- ఓటర్లారా.. అలర్ట్ అవ్వాలి మరి...
- బీఎల్వోలకు తోడుండాలె..
- ఓటును భద్రం చేసుకోవాలె ..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 24:** అంబర్‌పేట నియోజకవర్గ ఓటర్లారా.. అలర్ట్ అవ్వాలి! ..రేపట్నుంచి మీ ఇంటి కాలింగ్ బెల్ మోగితే.. కచ్చితంగా బీఎల్వో సార్లే (ఓటర్ల నమోదు అధికారులు) అనుకోవాలె. నియోజకవర్గంలో ఉన్న మొత్తం 2 లక్షల 65 వేల మంది ఓటర్ల లొల్లి తేల్చడానికి లీడర్లు కాదు.. ఈసారి ఆఫీసర్లే మీ ఇంటి ముంగిటికి వస్తున్నారు. అసలు మన ఓటు భద్రంగా ఉందా? ఎగిరిపోయిందా? లేదంటే వేరేటోళ్ల పేరు మీద ఏమైనా పడిందా? అనే సవాలచ్చ ముచ్చట్లను తేల్చేందుకు 'సమగ్ర ఓటర్ల సర్వే'కు సర్కారు సై అన్నది. ఇగ ఈ సర్వేల ఎవరి ఓట్లు ఉంటయో.. ఎవరివి పోతాయో తెల్వదు కానీ, ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడటం మంచిది.

### రాకుంటే ఒక్క కాల్ కొట్టు.. ఇంటికే వస్తారు!


ఈ సర్వే రేపటి నుంచి మొదలై వచ్చే నెల జులై 24 దాకా క్షేత్రస్థాయిలో సాగుతది. బీఎల్వోలు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు అడుగుతారు.

ఒకవేళ మీ ఇంటికి ఎవరైనా రాకపోతే.. కంగారు పడాల్సిన పనిలేదు. ఒక్క ఫోన్ కాల్ కొడితే చాలు.. బీఎల్వోలు నేరుగా మీ ఇంటికే పరిగెత్తు కుంటూ వస్తారు.

కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణలు, చనిపోయిన వారి పేర్లు తీసేయడం.. ఇట్లాంటి ముచ్చట్లన్నీ స్పాట్‌లోనే తేల్చేస్తారు.

గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన డేట్లు ఇవే: రేపటి నుంచి జులై 24: క్షేత్రస్థాయిలో ఇండ్ల సర్వే ముగిస్తారు. .జులై 31: ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటన చేస్తారు.ఆగస్టు 30న ఓట్ల మీద ఏమైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే చెప్పుకోవడానికి లాస్ట్ డేట్. ఇక అక్టోబరు 1వ తేదీ పక్కాగా తేల్చిన ఓటర్ల ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తారు. ఇగ లేట్ చేయకుండా రేపటి నుంచి వచ్చే ఆఫీసర్లకు మీ వివరాలు పక్కాగా చెప్పి, మీ ఓటును భద్రం చేసుకోండి.


ఎందుకంటే ఓటే మన ఆయుధం.. అది పోతే మళ్లీ ఐదేళ్ల వరకు ఏం చేయలేం!




## బీఎల్వోలకు తోడుండాలె.. ఓటును భద్రం చేసుకోవాలె

**- డీఎంసీ మారుతీ దివాకర్**

"రేపట్నుంచి బీఎల్వోలు ప్రతి ఇంటికి వచ్చేటందుకు అన్ని ఏర్పాట్లు పైలం చేశాం. ఆఫీసర్లు మీ ఇంటికొచ్చి అడిగిన వివరాలన్నీ పక్కాగా చెప్పి వాళ్లకు సహకరించాలి. ఒకవేళ మీరు ఇంట్లో లేక తాళం పెట్టి ఉంటే.. కంగారు పడొద్దు, వాళ్లు అట్లనే వదిలేసి పోరు. కనీసం మూడు సార్లు మీ ఇంటి చుట్టూ తిరుగుతారు. అప్పటికీ దొరకకపోతే.. మీ ఇంటి తలుపుకు నోటీసు అంటిస్తారు."ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.. "ఆ స్లిప్ చూసుకున్న ఓటర్లు తమ ఫారాలను నింపి నేరుగా బీఎల్వో చేతికి ఇయ్యొచ్చు. అదీ కుదరక పోతే.. ఆన్‌లైన్ WWW.VOTERS.ECI.GOV.IN వెబ్‌సైట్‌లకెళ్లి లేదా ECI APP (ఓటర్ హెల్ప్‌లైన్ యాప్) డౌన్‌లోడ్ చేసుకోండి.



ఈ సౌకర్యాన్ని అంబర్‌పేట జనాలు అందరూ వాడుకోవాలె...



# సర్‌పై నిర్లక్ష్యం చేస్తే అంతే...

- సొంత లీడర్‌లకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 24:** తెలంగాణల ఓటర్ల లిస్టు సవరణ పంచాయితీపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇంఛార్జ్‌లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగనే వార్నింగ్ ఇచ్చారు. "సర్ అనేది మస్తు సీరియస్ ముచ్చట.. దీంట్ల ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేదే లేదు" అని తేల్చి చెప్పారు. ఇవాళ వర్చువల్ మీటింగ్‌ల టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు ఏఐసీసీ పెద్దలు కూడా ఉన్నారు.

నా దగ్గర అన్ని రిపోర్టులు ఉన్నయ్: "కొందరు లీడర్లు సర్ పనిని లైట్ తీసుకుంటున్నారు. మేం చూస్తలేము అనుకోకుర్రి, వారిగా నా దగ్గర జిల్లా చిట్టా ఉంది, అన్నీ నోట్ చేసుకుంటున్నాం. పార్టీ కోసం పని చేయనోళ్లు మాకు అవసరమే లేదు."ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ 4 మీటింగులు పెడితే.. కాంగ్రెస్ 3 రే పెట్టింది. కొత్తగూడెంలో బీజేపీకి సీన్ లేకపోయినా 8 మీటింగులు పెట్టింది. ఓట్లు తీసేసేటోళ్లు 160 మీటింగులు పెడితే.. అధికారంలో ఉండి కూడా మనం వెనకబడటం ఏంటి అని మండిపడ్డాడు. సర్ పని సరిగ్గా చేయకపోతే పేదోళ్ల ఓట్లు గల్లంతవుతాయి. ఓటు పోతే వాళ్ల ఆధార్ కార్డు, రేషన్ కార్డులు కూడా పోతాయి. పేదోళ్లకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని అన్నరు..పది రోజులే టైం.. లేదంటే తీసేస్తాం: "ఇంచార్జ్ మంత్రులు ఇంకా బాధ్యతగా ఉండాలి. పార్టీ చెప్పిన మాట ఎవరైనా వినాల్సిందే. ఇంకో 10 రోజులు టైం ఇస్తున్నా.. అప్పటికి కూడా మారకపోతే, వాళ్లను పీకేసి వేరేటోళ్లను ఇంఛార్జ్‌లుగా పెడతాం. గ్రామాల్లో సర్పంచ్‌లను కలిసి సర్‌పై జనాలకు బాగా అవగాహన కల్పించాలి. పనిచేయకుండా పార్టీకి నష్టం చేస్తామంటే కుదరదని, ఎంత పెద్ద లీడరైనా సరే యాక్షన్ తప్పదని రేవంత్ రెడ్డి గట్టి హెచ్చరిక జారీ చేశారు.



## దానం నాగేందర్ చేతుల మీదుగా.. 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ..

**ఇయ్యాల్టి న్యూస్, హిమాయత్ నగర్, జూన్ 24:** తెలంగాణ సర్కార్ పెట్టిన ప్రోగ్రామ్‌లో భాగంగా.. ఇవాళ హిమాయత్‌నగర్ డివిజన్‌లో 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ మస్తు జోరుగా సాగింది. ఈ ముచ్చటకు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ముఖ్య అతిథులుగా వచ్చింఙ్రు. వాళ్ల చేతుల మీదుగా డివిజన్‌లోని ఆడబిడ్డలకు చీరలను పంచిపెట్టింఙ్రు. మన తెలంగాణ సర్కార్ ఆడబిడ్డల కోసం ఎన్నో పైసలొచ్చే, ఆసరా ఇచ్చే పథకాలను తీసుకొచ్చిందని, ఈ పథకాలన్నీ మహిళలంతా తెలుసుకోవాలి" అని ఎమ్మెల్యే దానం నాగేందర్ చెప్పిండు.ఈ చీరల పంపిణీ ప్రోగ్రామ్‌కు డివిజన్‌లోని పొదుపు సంఘాల మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మస్తు పెద్ద సంఖ్యలో వచ్చి సందడి చేశారు.

# చచ్చినోళ్ల పేర్లతో నకిలీ పత్రాలు..

## అంబర్‌పేట్‌లో కోట్ల విలువైన స్థలం కొట్టేసిన ఇద్దరు కేటుగాళ్ల అరెస్ట్!





**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 24:** చచ్చిపోయిన వారి పేర్లతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, ఒక నివాస స్థలం అక్రమంగా అమ్ముకున్న ఇద్దరు ఘరానా దొంగలను అంబర్‌పేట్ పోలీసులు గట్టిగ పట్టుకొని జైలుకు పంపింఙ్రు. ఇన్ స్పెక్టర్ టి.కిరణ్ కుమార్ చెప్పిన ముచ్చట ఇట్లుంది.. రామంతాపూర్‌కు చెందిన మంచికంటి బాలకృష్ణ తండ్రి.. 2006లో అంబర్‌పేట్ భారత్ నగర్‌లో ఉన్న 97.78 చదరపు గజాల ప్లాటును కొని, తన బిడ్డ కౌసల్య పేరు మీద రాసిచ్చాడు. అయితే కౌసల్య 2019లో, ఆమె తండ్రి 2020లో చనిపోయింఙ్రు. ఈ ఏడాది మార్చిలో బాలకృష్ణ ఆన్‌లైన్‌లో ప్రాపర్టీ ట్యాక్స్ రికార్డులు చూస్తే.. ఆ స్థలం తన చెల్లెలి పేరు మీద కాకుండా మహమ్మద్ ఖామర్ పాషా అనేటోడి పేరు మీద ఉంది. దీంతో ఫోర్జరీ బండారం బయటపడింది.. రిజిస్ట్రార్ ఆఫీస్‌కు పోయి ఆరా తీస్తే.. కౌసల్య సంతకాలను ఫోర్జరీ చేసి, 2008 నాటి నకిలీ నోటరీ పత్రాలు సృష్టించినట్లు తెలిసింది. ఆ నకిలీ కాగితాలతో మొదట అహ్మద్ బిన్ దర్దమ్ పేరు మీదకు మార్చి, ఆ తర్వాత ఈ ఏడాది జనవరి ఖామర్ పాషాకు అమ్మేసినట్టు బయటపడింది. దీంతో బాలకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.నిందితులు చాంద్రాయణ గుట్టకు చెందిన అహ్మద్ బిన్ దర్దమ్, అంబర్ పేట తురాబ్ నగర్ కు చెందిన మహమ్మద్ ఖామర్ పాషా ఈ ఇద్దరు నిందితులు కుమ్మక్కై కోట్ల విలువైన ఆస్తిని నొక్కేయాలని ప్లాన్ చేసినట్లు పోలీసులు తేల్చారు. నిన్న 23న ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా.. జడ్జి సారు వీళ్లకు జ్యుడీషియల్ రిమాండ్ విధించి జైలుకు పంపింఙ్రు. గీ నకిలీ కాగితాల వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గంజా అమ్ముతున్న నేపాలీ కేటుగాడు..

## అంబర్‌పేట పోలీసుల చేతికి చిక్కిండు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట , జూన్ 24:** రామంతాపూర్ రోడ్డుపై అమ్మ ఎలక్ట్రానిక్స్ కాడ గంజా అమ్ముతున్న ఓ నేపాలీ ముఠాగాడిని అంబర్‌పేట్ పోలీసులు పక్కా సమాచారంతో దొరకబట్టి జైలుకు పంపింఙ్రు.

ఇన్ స్పెక్టర్ టి.కిరణ్ కుమార్ చెప్పిన ముచ్చట ఇట్లుంది. పట్టుబడ్డోడి పేరు గోవింద్ ఖడ్కా (31 ఏండ్లు. వీడిది నేపాల్ దేశం కానీ.. ప్రస్తుతం మన రామమంతాపూర్‌లోనే ఉంటూ గంజాయి దందా నడుపుతున్నాడు. పోలీసులు వీణ్ణి పట్టుకున్నప్పుడు మొదట 26.20 గ్రాముల గంజాయి దొరికింది. ఆ తర్వాత వాడు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్‌తో రామంతాపూర్‌లోని వాని రూమ్‌కు పోయి సోదాలు చేయగా.. ఇంకో 13 ప్యాకెట్లతో పాటు లూజ్ గంజాయి దొరికింది. మొత్తం నిందితుడి దగ్గర నుంచి పోలీసులు మొత్తం 864.76 గ్రామాల గంజాయితో పాటు, కస్టమర్లతో మాట్లాడటానికి వాడుతున్న ఒక వీవో ఫోన్‌ను కూడా లాక్కున్నారు. వీడు పూణేకు చెందిన ఒకడి దగ్గర తక్కువ రేటుకు గంజాయి కొని.. ఇక్కడ లోకల్ ఉన్నోళ్లకు ఎక్కువ పైసలకు అమ్ముతూ అక్రమంగా సంపాదిస్తున్నట్లు పోలీసులు తేల్చి చెప్పారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా.. జడ్జి సారు రిమాండ్ విధించి జైలుకు పంపింఙ్రు. వీనికి గంజాయి సప్లై చేసిన పూణే వ్యక్తితో పాటు, ఇక్కడ వీని దగ్గర కొంటున్న కస్టమర్లను కూడా పట్టుకోవడానికి పోలీసులు గాలిస్తున్నారు.





**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 24:**

నల్లకుంట చర్చ్ గల్లీలో ఇయ్యాల కొత్త సీసీ రోడ్డు పనులను -ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్.. పాల్గొన్న బస్తీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు

# హాస్టల్ బాత్రూంలో యువతి ప్రసవం..

### కిటికీలో నుంచి విసిరేయడంతో శిశువు మృతి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 24:** సమాజం ఎటు పోతాంది? అప్పుడే పుట్టి, కళ్లు కూడా తెరువని ఆ అభం శుభం తెలీని పసికందు ఏం పాపం చేసిందని అంత దారుణంగా నూరేళ్ల ఆయుష్షును బుగ్గి పాలు జేసింఙ్రు? కన్నతల్లే కాటికి పంపిన ఈ అమానవీయ ఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అందరినీ కలిపివేస్తుంది.ఓ ప్రైవేట్ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటున్న యువతి ఎవరికీ తెల్వకుండా గర్భం దాల్చింది. పాపం పండకముందే దాచాలనుకుందో ఏమో గానీ.. హాస్టల్ బాత్రూంలోనే ప్రసవించింది. పుట్టిన బిడ్డను ఏం చేయాలో తోచక, గుండె రాయి చేసుకుని బాత్రూం వెంటిలేటర్ నుంచి బయటికి విసిరేసింది. లోకం చూడకముందే ఆ చిన్నారి ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. కాన్పు తర్వాత రక్తం పోయి ఆ యువతి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో హాస్టల్ నిర్వాహకులు ఆమెను నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పసికందు మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. తన సొంత బావ వల్లే ఆ అమ్మాయి గర్భం దాల్చి ఉండొచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. క్షణకాలం తప్పు చేసి, ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి నవజాత శిశువును కడతేర్చిన ఈ ఘటన వింటేనే ఒళ్లు గగుర్పొడుస్తోంది. ఆ యువతి కోలుకుంటేనే అసలు నిజాలు బయటికి రానున్నాయి.



# తుంగభద్ర నీళ్లపై సీఎం రేవంత్ రెడ్డి నజర్..

### జలసౌధల అధికారులతో కిర్రాక్ మీటింగ్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 24:** మన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల హక్కులు, పక్క రాష్ట్రాలతో ఉన్న జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగనే ఫోకస్ పెట్టిండు. దీంట్లలో భాగంగానే ఇవాళ హైదరాబాద్‌లోని 'జలసౌధ'ల తుంగభద్ర నీళ్లకు సంబంధించిన పంచాయితీపై సీఎం ఒక హైలెవెల్ మీటింగ్ పెట్టిండు. ఈ మీటింగ్‌ల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారితో పాటు ప్రభుత్వ పెద్ద ఆఫీసర్లు, చీఫ్ ఇంజినీర్లు కూర్చున్నారు.తుంగభద్ర నది నీళ్ల తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా ఏంటి? మన హక్కులను ఎట్లా కాపాడుకోవాలె? అనే ముచ్చటపైనే గీ భేటీల మెయిన్‌గా ముచ్చటించింఙ్రు.



ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలతో ఉన్న జల వివాదాల మీద సీఎం రేవంత్ రెడ్డి గంటల తరబడి రివ్యూ చేసిండు. పక్క రాష్ట్రాల నుంచి వస్తున్న సవాళ్లు ఏంటి? వాళ్లను తట్టుకొని మన నీళ్లను మనం ఎట్లా సాధించుకోవాలె? అనే వ్యూహాలపై అధికారులకు సీఎం గట్టి దిశానిర్దేశం చేసిండు.

పొరుగు రాష్ట్రాలు ఎన్ని సవాళ్లు విసిరినా.. మన తెలంగాణకు ఒక్క చుక్క నీరు కూడా తక్కువ కాకుండా చూసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఖరాఖండిగా చెప్పిండు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# స్టాక్ మార్కెట్లకు భారీ జోష్.. 790 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్ ఇయ్యాల బుధవారం భారీ లాభాలతో ముగిశాయి. ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, ఫైనాన్షియల్, రియల్టీ రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్లు జరగడంతో మార్కెట్లు లాభాల బాట పట్టాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 790.54 పాయింట్లు లాభపడి 76,991.22 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 197.55 పాయింట్లు పెరిగి 24,021.65 వద్ద ముగిసింది.ట్రేడింగ్ సెషన్ ఆరంభం నుంచే మార్కెట్లలో సానుకూల సెంటిమెంట్ కనిపించింది. కీలక రంగాల్లో ఇన్వెస్టర్లు షేర్లను కొనుగోలు చేయడంతో సూచీలు మంచి లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీలో ఇంటర్గ్లోబ్ ఏవియేషన్, అదానీ ఎంటర్ప్రైజెస్, ట్రెంట్ షేర్లు అత్యధికంగా లాభపడి టాప్ గెయినర్స్‌గా నిలిచాయి.రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ రియల్టీ సూచీలు 2 శాతానికి పైగా లాభపడి మార్కెట్ ర్యాలీని నడిపించాయి. నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కూడా మంచి లాభాలను నమోదు చేశాయి.








## కేసీఆర్ అప్పులు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేశారు..భట్టి

**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, జూన్ 24:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన అప్పులకు సంబంధించి అసలు వడ్డీ చెల్లిస్తూనే ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పదేళ్లపాటు అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కొడుకు, అల్లుడు, కూతురు రాష్ట్రంలో తిరుగుతూ గాలి కబుర్లు గాలి మాటలు చెబుతున్నారని విమర్శించారు. వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీన నిర్వహించనున్న రైతు ఆశీర్వాద మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఎలాంటి టెక్నాలజీ అందుబాటులో లేని1967 సంవత్సరంలో ప్రారంభమైన నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు చెక్కుచెదరకుండా లక్షలాది ఎకరాలకు నేటికీ సాగునీరు అందిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే టెక్నాలజీ ఉన్న సమయంలో బీఆర్ఎస్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు రెండు సంవత్సరాలకే కుంగి పోయిందని చెప్పారు.

## తెలంగాణలో జనసేన జోరు... భారీ చేరికల కోసం ప్రత్యేక కమిటీ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 24:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ ఇప్పుడు పొరుగు రాష్ట్రమైన తెలంగాణపై తన ఫోకస్ పెంచింది. తెలంగాణలో పార్టీ ఉనికిని చాటడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కేడర్‌ను బలోపేతం చేసేందుకు జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాచరణ మొదలుపెట్టారు.రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, ఇతర పార్టీల నుండి వచ్చే వలసలను సమన్వయం చేయడానికి ఏడుగురు సభ్యులతో కూడిన 'తెలంగాణ జాయినింగ్స్ కమిటీ'ని అధికారికంగా నియమించారు. పార్టీ భావజాలానికి ఆకర్షితులవుతున్న విద్యావంతులు, సామాజికవేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్/ఐపీఎస్ అధికారులు, తటస్థులను లైన్‌లోకి తెచ్చే బాధ్యతను ఈ ఏడుగురు సభ్యులకు అప్పగించారు. తెలంగాణ వ్యాప్తంగా వస్తున్న చేరికల విజ్ఞప్తులను ఈ జాయినింగ్స్ కమిటీ మొదట క్షుణ్ణంగా పరిశీలిస్తుంది.



ఆ తర్వాత ఆ రిపోర్టులను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి క్లియరెన్స్ చేసి, నేరుగా అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తారు.

అనంతరం పవన్ ఇచ్చే దిశా నిర్దేశం మేరకు త్వరలోనే హైదరాబాద్ వేదికగా భారీ ఎత్తున చేరికల కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించనున్నారు.

## ఎట్టకేలకు... బాల్క సుమన్‌కు బెయిల్ మంజూరు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 24:** మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇద్దరి పూచీకత్తులతో ఆయనకు బెయిల్ ఇచ్చారు. గత నెల 26న తెలంగాణ భవన్‌లో జరిగిన టీబీజీకేఎస్ సమావేశంలో బాల్క సుమన్ మాట్లాడారు.

అందులో నాంపల్లిలోని సింగరేణి భవన్‌తోపాటు మందమర్రిలోని జీఎం కార్యాలయంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. దీనిపై సింగరేణి భవన్ అధికారులు నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోలీసులు బాల్క సుమన్ అరెస్టు చేశారు. ఈ కేసులో బాల్క సుమన్‌కు తాజాగా బెయిల్ మంజూరైంది.అసలేం జరిగిందంటే.. సింగరేణి కార్యాలయాలు, రైలు పట్టాలపై బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు




చేశారు. మిలిటెంట్ తరహా ఉద్యమాలు చేయాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## 'ఇరాన్ అణు కేంద్రాల్లో మళ్లీ తనిఖీలు'

### - యూఎన్ అణుశక్తి సంస్థ చీఫ్ కీలక ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24:** ఇరాన్ అణు కార్యక్రమంపై నెలకొన్న అనిశ్చితికి తెరపడేలా ఐక్యరాజ్యసమితి అణుశక్తి సంస్థ డైరెక్టర్ జనరల్ రఫెల్ మారియానో గ్రోస్సీ కీలక ప్రకటన చేశారు. అమెరికా- ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన తాత్కాలిక ఒప్పందం ప్రకారం ఇరాన్‌లోని అణు ఇంధన శుద్ధి కేంద్రాలను ఐఏఈఏ తనిఖీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అణు కార్యకలాపాల పర్యవేక్షణలో ఐఏఈఏ పాత్ర అత్యంత కీలకమని, తనిఖీలు తప్పనిసరిగా జరుగుతాయని పేర్కొన్నారు.జపాన్‌లోని ఫుకుషిమా దైచీ అణు విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా మీడియాతో మాట్లాడిన గ్రోస్సీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణు కేంద్రాలపై తనిఖీల విషయంలో అమెరికా, ఇరాన్ నుంచి విభిన్న ప్రకటనలు వస్తున్నప్పటికీ, ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఇరాన్ అణు కేంద్రాల తనిఖీలపై వస్తున్న సందేహాలకు గ్రోస్సీ సమాధానం ఇచ్చారు. రాజకీయ నాయకుల ప్రకటనలు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉండవచ్చని, అయితే అధికారిక ఒప్పందంలోని అంశాలే ముఖ్యమని పేర్కొన్నారు.





## ఖమేనీ అంత్యక్రియలకు ప్రధాని మోదీకి ఆహ్వానం..

### ఆహ్వానించిన ఇరాన్ ప్రెసిడెంట్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24:** ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరుకావాలని భారత ప్రధాని మోదీని ఇరాన్ ఆహ్వానించింది... ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు పెజెష్కియాన్ స్వయంగా లేఖ రాశారు. మరి దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. భారత్ ఇప్పటివరకు ఇరాన్-అమెరికా ఉద్రిక్తతల విషయంలో శాంతి, చర్చల ద్వారానే పరిష్కారం కావాలని తన వైఖరిని చెబుతూ వస్తోంది.. ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జూలై 4న ప్రారంభం కానున్నాయి. పలు దశల్లో జరిగే నివాళి కార్యక్రమాల అనంతరం జూలై 9న ఆయన స్వస్థలమైన మష్హద్‌లో ఖననం చేయనున్నారు. టెహ్రాన్, ఖోమ్ నగరాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫిబ్రవరిలో జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 86 ఏళ్ల ఖమేనీ మరణించినట్లు ఇరాన్ ప్రకటించింది.దాదాపు 36 ఏళ్ల పాటు ఆయన ఇరాన్‌కు సుప్రీం లీడర్‌గా సేవలందించారు. అంత్యక్రియలకు కోట్ల సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తరపున కూడా ప్రతినిధి బృందం హాజరుకానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇరాన్ అధ్యక్షుడు తనను కూడా ఆహ్వానించారని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు.




## ముగ్గురు రష్యన్ మహిళలతో అఫైర్స్..

### విచారణలో బిల్‌గేట్స్ షాకింగ్ నిజాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, అపర కుబేరుడు బిల్‌గేట్స్ చుట్టూ మళ్లీ వివాదాలు ముసురుకున్నాయి. అమెరికా హౌస్ ఓవర్‌సైట్ కమిటీ విచారణకు సంబంధించిన అధికారిక పత్రాల ప్రకారం.. గతంలో ముగ్గురు రష్యన్ మహిళలతో తనకు ఉన్న వివాహేతర సంబంధాల గురించి బిల్ గేట్స్ స్వయంగా అంగీకరించారు. అంతేకాదు, ఈ సంబంధాల ఆధారంగానే జెఫ్రీ ఎప్‌స్టీన్ తనను బ్లాక్‌మెయిల్ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించాడని గేట్స్ విచారణలో వెల్లడించారు. అమెరికా న్యాయ శాఖ విడుదల చేసిన నివేదికల ప్రకారం.. బిల్ గేట్స్‌తో సంబంధాలు ఉన్నట్లు పేర్కొన్న ముగ్గురు రష్యన్ మహిళల్లో మిలా ఆంటోనోవా ఉన్నారు. ఈమె ఒక బ్రిడ్జ్ ప్లేయర్ కాగా 2010 ప్రాంతంలో బిల్ గేట్స్ ఈమెను కలిశారు. ఆంటోనోవా సాఫ్ట్‌వేర్ కోడింగ్ నేర్చుకోవడానికి అవసరమైన ఫీజును జెఫ్రీ ఎప్‌స్టీన్ చెల్లించాడు. ఆ తర్వాత ఇదే విషయాన్ని చూపిస్తూ ఎప్‌స్టీన్ తనను బెదిరించాడని గేట్స్ పేర్కొన్నారు. రెండో మహిళ కరిమా నిగ్మతులీనా రష్యన్ సంతతికి చెందిన ఈమె ఓ ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త, మేనేజ్‌మెంట్ ఎక్స్‌పర్ట్. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో ముడిపడిన కొన్ని ప్రాజెక్టులలో ఈమె పనిచేసింది. ఇక మూడో మహిళ అలిస్ జాకబ్స్ నెస్సెల్‌రోడ్ కూడా ఉన్నారు.

## పాలమూరు జల హక్కుల కోసం ఉద్యమించాల్సిన పరిస్థితి తీసుకురావద్దు: హరీశ్‌రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 24:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. తుంగభద్ర జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టవద్దని, రాష్ట్ర హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని లేఖలో పేర్కొన్నారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలని, ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని లేఖలో కోరారు. తెలంగాణ జల హక్కులను బేరసారాల అంశంగా మార్చారా అని రేవంత్?రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. తుంగభద్రపై కర్ణాటక ప్రాజెక్టులు నిర్మిస్తుంటే ఎందుకు అడ్డుకోవట్లేదని నిలదీశారు. కర్ణాటక ప్రాజెక్టులు పూర్తయితే తెలంగాణ నీటి వాటా తగ్గుతుందని, ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.తుంగభద్రపై కర్ణాటక చేపడుతున్న అక్రమ ప్రాజెక్టులను తక్షణమే అడ్డుకోవాలని సీఎం రేవంత్?రెడ్డిని హరీశ్‌రావు కోరారు. సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీ, జలశక్తి మంత్రిత్వ శాఖకు అభ్యంతరాలు తెలపాలని సూచించారు. అవసరమైతే కర్ణాటక అక్రమ ప్రాజెక్టులపై సుప్రీంకోర్టులో కేసు వేయాలని కోరారు. పాలమూరు జల హక్కుల కోసం ఉద్యమించాల్సిన పరిస్థితి తీసుకురావద్దని హరీశ్‌రావు హితవు పలికారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే ప్రతి నిర్ణయాన్ని బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.






## మంత్రి పదవుల కోసం మఠాధిపతులతో లాబీయింగ్..

### కాంగ్రెస్ హైకమాండ్ సీరియస్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24:** కర్ణాటకలో డీకే శివకుమార్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరినా అధిష్టానానికి తలనొప్పులు తప్పడం లేదు. మొన్నటి వరకు ముఖ్యమంత్రి మార్పు విషయంలో ఒత్తిళ్లు రాగా తాజాగా మంత్రివర్గంలో స్థానం కోసం లాబీయింగ్?లు పెరిగిపోవడం హైకమాండ్?కు సమస్యగా మారినట్లు తెలుస్తోంది. కేబినెట్?తో తమకు బెర్త్ కల్పించాలని ఎమ్మెల్యేలు అధిష్టానానికి మొరపెట్టుకోవడంతో పాటు తమకు తెలిసిన వారి పక్షాన వివిధ మఠాధిపతులు సైతం లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సిద్దరామయ్య రాజీనామా తర్వాత జూన్ 3న డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా, జి.పరమేశ్వర ఉప ముఖ్యమంత్రిగా మొత్తం 14 మందితో కూడిన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. అయితే కర్ణాటక క్యాబినెట్‌లో గరిష్టంగా 34 మందికి అవకాశం ఉండటంతో మిగిలిన 20 ఖాళీ పదవుల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. తమ సామాజిక వర్గాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలంటూ గత కొన్ని వారాలుగా వివిధ మతాల స్వామీజీలు, కమ్యూనిటీ లీడర్లు బహిరంగంగా డిమాండ్లు చేయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో మంత్రి వర్గంలో చోటు కోసం ఎవరూ లాబీయింగ్‌లు చేయవద్దని ఎమ్మెల్యేలు, సన్యాసులు, కమ్యూనిటీ లీడర్లను కాంగ్రెస్ హైకమాండ్ గట్టిగా హెచ్చరించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.




## వడ్డీ రేట్ల పెంపుపై ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24:** వడ్డీ రేట్ల పెంపుపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రస్తుతం వడ్డీ రేట్ల పెంపుపై తక్షణ నిర్ణయం తీసుకునే ఆలోచన లేదని స్పష్టం చేశారు. తాజాగా ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న చమురు ధరల ప్రభావం, ద్రవ్యోల్బణ పరిస్థితులను ఆర్‌బీఐ నిశితంగా గమనిస్తోందని ఇటువంటి పరిస్థితుల్లో వడ్డీ రేట్ల పెంపుపై మాట్లాడటం తొందరపాటే అవుతుందన్నారు. ఈ మేరకు మార్కెట్‌లో వడ్డీ రేట్ల పెంపుపై జరుగుతున్న ప్రచారానికి ఆయన తెరదించారు. ఒకవేళ మేము మార్కెట్‌ను వడ్డీ రేట్ల పెంపునకు సిద్ధం చేయాలనుకుంటే.. మా ద్రవ్య విధాన వైఖరిని న్యూట్రల్ నుండి రెస్ట్రిక్టివ్‌గా మార్చే వాళ్లమని వివరించారు. వడ్డీ రేట్లపై ఎంపీసీ కమిటీ ప్రతి సమావేశంలోనూ పరిస్థితులను సమీక్షించి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.



## కమల్ హాసన్ కూడా పనికిరాడు..

### భట్టి విక్రమార్కపై కేటీఆర్ సెటైర్

**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, జూన్ 24:** మా భట్టి విక్రమార్క అయితే కమల్ హాసన్‌ను మించిన యాక్టింగ్ చేశారు. కమల్ హాసన్ గారిని మరిపించారు. కమల్ హాసన్ సరిపోరు.. ఇంకా పెద్ద యాక్టర్ ఎవరూ సరిపోరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గుర్తుందా.. మల్లు భట్టి విక్రమార్క మధిరలో గ్యారంటీ కార్డులను పట్టుకొని ఈ కార్డులను భద్రంగా పెట్టుకోండి. నూరు రోజులు గట్టిగా గూట్లో దాచుకోండి. 101వ రోజు మా కాంగ్రెస్ కార్యకర్తలు వస్తారు. వచ్చి ఆ కార్డులు తీసుకొని మీ ఒక్కొక్క కుటుంబానికి సంవత్సరానికి రూ.2.50 లక్షలు ఇచ్చే బాధ్యత మాది అన్నారు.

ఆయనను నమ్మమేమో అని తీసుకెళ్లి బాండ్ పేపర్‌పై రాసి దేవుడి దగ్గర పెట్టి దండం పెట్టిన నాయకుడు భట్టి విక్రమార్క. అయ్యా భట్టిగారు మీ ఖమ్మం జిల్లా వేదికగానే అడుగుతున్నా.. ఎక్కడ పెట్టుకోవాలే ఈ కార్డులు.. భద్రంగా పెట్టుకోమంటివి కదా.. ఎక్కడ పెట్టాలో చెప్పాలి.. ఏం చేయాలే నీ కార్డులను బొంద పెట్టాల్నా.. సంవత్సరికం చేయాలా.. నీ గ్యారంటీ కార్డులకు, గ్యారంటీ గారడీకి ఏం సమాధానం చెప్తావని అడుగుతున్నానన్నారు కేటీఆర్.

## నగరంలో రూ.1.22 కోట్ల ట్రేడింగ్ మోసం..

### 'మ్యూల్ ఖాతాల'ముఠా గుట్టురట్టు

**ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, జూన్ 24:** హైదరాబాద్‌లో వాట్సాప్ గ్రూపులు, నకిలీ వెబ్‌సైట్ల ద్వారా భారీ లాభాల ఆశ చూపి ఓ వ్యక్తి నుంచి రూ.1.22 కోట్లు దోచుకున్న అంతర్రాష్ట్ర సైబర్ ముఠాకు చెందిన ఇద్దరు నిందితులను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు . బాధితుడిని ఒక నకిలీ వాట్సాప్ ట్రేడింగ్ గ్రూప్‌లో చేర్చి, స్టాక్ మార్కెట్, ఐపీవోల్లో పెట్టుబడులతో భారీ





లాభాలు వస్తాయని నమ్ముతున్నారు. బాధితుడు రిజిస్టర్ చేసి రూ.1.22 కోట్లు పెట్టుబడి పెట్టగా.. అతనికి నమ్మకం కలిగించడానికి నకిలీ వెబ్‌సైట్ స్క్రీన్‌పై ఏకంగా రూ.15.69 కోట్ల లాభం వచ్చినట్లు చూపించారు.ఆ లాభాన్ని విత్డ్రా చేసుకోబోగా, ఐపీవో సబ్‌స్క్రిప్షన్ కోసం మరో రూ.35 లక్షలు కట్టాలని డిమాండ్ చేశారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.నిందితులు సైబర్ నేరాల ద్వారా వచ్చే నల్లధనాన్ని దారి మళ్లించడానికి పెద్ద ఎత్తున 'మ్యూల్ బ్యాంక్ ఖాతాల' (మ్యూల్ అకౌంట్స్) నెట్‌వర్క్‌ను నడుపుతున్నారు.నిందితులు వాడిన బ్యాంక్ ఖాతాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో నమోదైన దాదాపు 44 సైబర్ కేసులతో సంబంధం ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.ఇలాంటి నకిలీ ట్రేడింగ్ లింకులు, వాట్సాప్ గ్రూపుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

## క్రైమ్ థ్రిల్లర్స్ కూడా పనికిరావు..
# 4 నెలలు..! 8 హత్యలు..!! కారణాలు తెలిస్తే షాకే..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24:** ఛత్తీస్‌గఢ్‌లోని బలోదాబజార్ జిల్లా ఖర్వే గ్రామంలో గత నాలుగు నెలల్లో ఎనిమిది మంది అనుమానాస్పద స్థితిలో మరణించారు.మొదట్లో ఇవి సాధారణ మరణాలని అందరూ భావించారు, కానీ చనిపోయిన వారంతా చివరిగా రామ్ సహాయ్ జైస్వాల్ అనే కిరాణా వ్యాపారిని కలిశారని తేలడంతో పోలీసులకు అనుమానం వచ్చింది.పోలీసులు మృతదేహాలను వెలికితీసి పోస్ట్‌మార్టం నిర్వహించగా, వారందరికీ బోరాక్స్ పౌడర్ అనే విషం ఇచ్చి చంపినట్లు తేలింది.నిందితుడు ఇచ్చిన విషపు డ్రింక్ తాగి, అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడిన కార్తీక్ అనే వ్యక్తి ఇచ్చిన సాక్ష్యంతో ఈ మారణహోమం వెలుగులోకి వచ్చింది.నిందితుడు జైస్వాల్ బాధితులకు విషమిచ్చిన తర్వాత.. తానే స్వయంగా వారిని హాస్పిటల్‌కు తీసుకెళ్లేవాడు. అంతేకాకుండా, వారి అంత్యక్రియల్లో సైతం పాల్గొంటూ తనపై ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు.పాత కక్షలు, అప్పుల గొడవల వల్లే ప్రతీకారంతో



ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల విచారణలో నిందితుడు అంగీకరించాడు.ప్రస్తుతం పోలీసులు నిందితుడిపై 8 హత్య కేసులు, ఒక హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.





# రచ్చరచ్చ చేస్తోన్న.. రుహిసింగ్..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24:**

రుహిసింగ్.. ఫెమినా మిస్ ఇండియాలో రన్నరప్‌గా నిలిచింది. 2014లో మిస్ ఇండియా యూనివర్స్ ఇన్ పీస్ అండ్ హ్యూమానిటీ టైటిల్ కైవసం చేసుకుంది. హాట్ మోడల్‌గా రుహి సింగ్ పేరు గడించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఉంటూ తన ఫ్యాన్స్ గుండెల్లో ఫొటోల గునపాలు దింపేస్తోంది.



# రామ్ చరణ్‌పై ప్రధాని ప్రశంసలు..

## మెగాస్టార్ చిరంజీవి భావోద్వేగ పోస్ట్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24:** టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా భావోద్వేగ ట్వీట్ చేశారు. ఆయన సుమతీ శతకంలోని ప్రసిద్ధ పద్యం "పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడు పుట్టదు, జనులా పుత్రుని గనుగొని పొగడగా, పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ!" అన్న సూక్తిని నిజం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఇటీవల రిపబ్లిక్ టీవీ నిర్వహించిన ఒక ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌ను "న్యూ ఏజ్ మెగాస్టార్"అని సంబోధించడం పట్ల చిరంజీవి తన సంతోషాన్ని, ఒక తండ్రిగా తనకు కలిగిన గర్వాన్ని అభిమానులతో పంచుకున్నారు.




# బీచ్ వెకేషన్లో స్టైలిష్‌గా కవ్విస్తూ...శియా శంకర్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24:** ప్రముఖ నటి, బిగ్‌బాస్ ఫేమ్ జియా శంకర్ బీచ్ వెకేషన్స్‌లో చాలాసార్లు మెరిసి, తన స్టైలిష్ మరియు గ్లామరస్ లుక్స్‌తో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆమె సముద్రపు ఒడ్డున తీసుకున్న ఫోటోలు, బీచ్ వైబ్స్ , గ్లోయింగ్ లుక్స్‌కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు.



# బోల్డ్ షూట్స్‌తో... రాగిణి ద్వివేది

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24: కన్నడ స్టార్ హీరోయిన్ రాగిణి ద్వివేది తన గ్లామరస్, బోల్డ్ ఫొటోషూట్స్ ద్వారా సోషల్ మీడియాలో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటారు. 'తుప్పద హుడుగి' గాఅభిమానులచే ముద్దుగా పిలవబడే ఈమె, తన స్టైలిష్ అవుట్‌ఫిట్స్, ఈత దుస్తులు మరియు ట్రెండీ లుక్స్‌కు సంబంధించిన హాట్ ఫొటోలను తరచూ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఉంటుంది..



# మనోళ్ళని ఫిదా చేసేస్తున్న... నేపాలీ భామ అదితి!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24:** అదితి బుధతోకి.. ఈమె నేపాలీ భామ. క్వీన్ ఆఫ్ ఇన్ స్టా గ్రామ్ అంటుంటారు కూడా. ఖాట్మండుకి చెందిని ఈ నటి 'క్రి'అనే సినిమాతో నేపాలీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. అయితే సోషల్ మీడియాలో ఫాస్ట్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ సెక్సీ పోజులతో మనోళ్లను ఫిదా చేస్తోంది.

## తలైవర్ 173 టైటిల్ రివీల్..
# 'ధర్మన్'గా సూపర్ స్టార్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24:** సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'తలైవర్ 173'కు సంబంధించిన టైటిల్ మరియు ఫస్ట్



లుక్ పోస్టర్ ను మేకర్స్ తాజాగా అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'ధర్మన్: ది డెడ్లీ డాక్టర్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారి అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన పోస్టర్‌లో రజనీకాంత్ డాక్టర్ గెటప్‌లో కనిపిస్తూ, చేతిలో శస్త్రచికిత్స పరికరాలతో మాస్ లుక్‌లో దర్శన మిచ్చారు. ఆయన లుక్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రానికి అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తుండగా, లోక నాయకుడు కమల్ హాసన్ సమర్పి స్తున్నారు.

కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో యోగి బాబు, సిమ్రాన్, రాశి ఖన్నా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే 'కూలీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్న రజనీకాంత్, 'ధర్మన్'లో మరో పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్న నేపథ్యంలో అభిమానుల్లో భారీ స్థాయిలో ఆసక్తి నెలకొంది.

# రీల్స్ పిచ్చి పాడుగాను... షూట్ చేస్తుండగా స్పాట్‌లోనే ఇద్దరు..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24:**

సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం నేటి తరం కుర్రకారు ఏ స్థాయికి దిగజారుతుందో, ప్రాణాలను సైతం ఎలా పణంగా పెడుతుందో చెప్పడానికి ఏపీ కడప జిల్లాలో జరిగిన ఈ విషాద ఘటనే నిదర్శనం. అప్పటివరకు కళ్లముందే నవ్వుతూ పని చేసుకున్న ఇద్దరు కూలీలు, కేవలం ఒకే ఒక్క వీడియో మోజులో పడి అనంత లోకాలకు వెళ్లిపోయిన తీరు స్థానికులను తీవ్రంగా కలిచివేస్తోంది.కడప జిల్లా ఎర్రగుంట్ల పట్టణంలోని ఆటో నగర్ కాలనీలో ఈ గుండెలవిసే దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇక్కడి ఒక వాటర్ సర్వీసింగ్ సెంటర్లో జీవనోపాధి కోసం జార్ఖండ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన కొందరు యువకులు పని చేస్తున్నారు. రోజులాగే శ్రమించి పని ముగించుకున్న వారు, రాత్రి ఎనిమిది గంటల సమయంలో సర్వీసింగ్ కేంద్రాన్ని శుభ్రం చేయడం ప్రారంభించారు. అయితే రీల్స్ పిచ్చి ఊహించని ప్రమాదానికి దారితీసింది. చేతిలో ఉన్న వాటర్ పైపుతో నీళ్లను పైకి చిమ్ముతూ, మొబైల్ ఫోన్లలో వీడియోలు చిత్రీకరించడం మొదలుపెట్టారు.చాలా సేపటి వరకు నీటితో రకరకాలుగా ఆడుకుంటూ వీడియోలు తీసుకున్న ఆ యువకులు, ఆ తర్వాత చేసిన ఒక చిన్న పొరపాటు వారి జీవితాలనే ముగించేసింది.



వాటర్ సర్వీసింగ్ సెంటర్ పైభాగంలో హై వోల్టేజ్ విద్యుత్ వైర్లు వెళ్తుండగా, యువకులు ఏమాత్రం గమనించకుండా వాటర్ పైపుతో నీళ్లను అత్యంత వేగంగా ఆ వైర్ల వైపు కొట్టారు. నీరు మంచి విద్యుత్ వాహకం కావడంతో, ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ జరిగి విద్యుత్ తీగల నుంచి కరెంట్ నీటి ధార ద్వారా పైపుకు సరఫరా అయింది. ఈ ఘోర ప్రమాదంలో పైపు పట్టుకున్న ఝార్ఖండ్ కు చెందిన సుమిత్ నాయక్ అనే యువకుడు కరెంట్ షాక్ తీవ్రతకు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.కళ్లముందే తన స్నేహితుడు కరెంట్ షాక్‌కు గురై కొట్టుమిట్టాడుతుండటం చూసి అక్కడే ఉన్న సంజయ్ కుమార్ అనే మరో యువకుడు తట్టుకోలేకపోయాడు. ఎలాగైనా తన మిత్రుడిని కాపాడాలనే ఆరాటంతో ముందుకు వెళ్రాడడు. అయితే విద్యుత్ షాక్ తీవ్రత ఎక్కువగా ఉండటంతో సంజయ్ కుమార్ కూడా తీవ్రమైన షాక్‌కు గురై అపస్మారక స్థితిలో అక్కడే పడిపోయాడు. గమనించిన స్థానికులు, తోటి కార్మికులు వెంటనే స్పందించి సంజయ్ కుమార్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే పరీక్షించిన వైద్యులు ఆ యువకుడు అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు

# వామ్మో..ఈ చేప ఖరీదు రెండు లచ్చలంట..
## అసలు కిటుకు ఏందంటే....

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24:** ఏపీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది సముద్ర తీరంలో అరుదైన భారీ కచిడి చేప మత్స్యకారుల వలకు చిక్కి అందరి దృష్టిని ఆకర్షించింది.

సుమారు రెండు నెలలపాటు చేపల వేట నిషేధం అనంతరం సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులకు తొలి వేటలోనే ఈ అరుదైన చేప లభించడంతో ఆనందం వ్యక్తం చేశారు. సుమారు 25 కిలోల బరువున్న మగ కచిడి చేప వలకు చిక్కడంతో అంతర్వేది హార్బర్ ఒక్కసారిగా సందడిగా మారింది. ఇంత భారీ పరిమాణంలో కచిడి చేప లభించడం చాలా అరుదని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. చేపను చూసేందుకు పెద్ద సంఖ్యలో స్థానికులు, మత్స్యకారులు హార్బర్‌కు తరలివచ్చారు.

హార్బర్‌లో నిర్వహించిన వేలంలో ఈ అరుదైన చేపకు భారీ ధర పలికింది. పాలకొల్లుకు చెందిన ఓ వ్యాపారి ఏకంగా రూ.2 లక్షలకు ఈ చేపను కొనుగోలు చేయడంతో అక్కడున్న వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు.

దీంతో మత్స్యకారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. స్థానిక



మత్స్యకారుల కథనం ప్రకారం, కచిడి చేప పొట్ట భాగంలోని ప్రత్యేక అవయవాలను ఔషధాల తయారీలో వినియోగిస్తారని, అందుకే దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఈ చేపలకు మంచి డిమాండ్ ఉంటుందని తెలిపారు. అరుదుగా దొరికే ఈ చేపలకు భారీ ధర లభించడం కూడా అందుకేనని పేర్కొన్నారు.

రెండు నెలల వేట విరామం తర్వాత ఇలాంటి విలువైన చేప వలకు చిక్కడం శుభసూచకమని మత్స్య కారులు భావిస్తున్నారు. ఈ సంఘటన ప్రస్తుతం అంతర్వేది పరిసర ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది. కచిడి చేపకు పలికిన రూ.2 లక్షల ధర స్థానికంగా విశేష ఆసక్తిని రేకెత్తిస్తోంది.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396